W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

17-1-2026



03

## గుట్టల నడుమ.. సూర్యుడు అస్తమం

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం పక్కనే ఉన్న పవిత్ర గోదావరి నది తీరంలో శుక్రవారం కనుమ రోజు సూర్యుడు అస్తమించే సమయాన గోదావరి ఆల్హాదకరంగా చూపరులను ఆకట్టుకుంది.



06

## వనం వీడి జనంలోకి వనదేవతలు

రెండేళ్లకొక్కసారి వనం వీడి జనంలోకి వచ్చే వనదేవతల జన జాతర తేదీలు ఖరారు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధి లోని పడమట నర్సాపురం చిలకలగుట్ట వద్ద కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల వనజాతర తేదీలను పూజారులు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు శుక్రవారం ప్రకటించారు.




07

## కోడి పందెం!

సంక్రాంతి సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ ముచ్చటగా మూడు రోజుల పాటు కుల మతాలక తీతంగా ప్రజలం దరూ పండగ సంబరాలను ఘనంగా జరు పుకున్నారు. సాంప్రదాయాల కొనసా గింపు, పల్లెల ఉల్లాసం పరిపూర్ణం సంక్రాం తి పండుగ వేళ, ఆంధ్ర ప్రాంతంలోని ప్రసిద్ధ కోడి పందాలకు తెలంగాణ పల్లెల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వెళ్లి ప్రత్యక్షంగా వీక్షించారు. శుక్రవారం సైతం కోడి పందాలు జరిగాయి.





# రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

- చారిత్రక ఘట్టం.. మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ
- 18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం/భద్రాద్రి బ్యూరో, మహా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్ట నున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థా పనలు ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు.

### 18న సీఎం రేవంత్ రాక

సమ్మక్క-సారలమ్మ జాతరను కుంభమేళా కంటే అద్భుతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. మేడారంలో కాకతీయుల నాటి వైభవం ఉట్టిపడేలా నిర్మించిన రాతి కట్టడాలను 19వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. అలాగే గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

05



# కమ్యూనిస్టులు ఐక్యం కావాలి

**నేలకొండపల్లి, జనవరి 16 మహా:** కమ్యూనిస్టులు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ తెలిపారు. స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్ లో శుక్రవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దేశంలో ఉన్న కమ్యూనిస్టులు అంతా ఒకే తాటిపై రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వందేళ్లు ను పూర్తి చేసుకున్న సీపీఐ ఖమ్మం లో ఈ నెల 18 న బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ కమ్యూనిస్టులు ఒకే గొడుగు కింద కు వచ్చే విధంగా కార్యచరణ వేదిక గా నిలుస్తుందని అన్నారు. ఖమ్మం సభకు నేలకొండపల్లి నుంచి భారీ ఎత్తున తరలివెళ్లనున్నట్లు తెలిపారు. -జాతీయ నాయకుల వేషదారణ. డప్పు వాయిద్యాలతో 3 కిలోమీటర్ల వరకు ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. 3 వేల మందితో పెద్ద ఎత్తున ర్యాలీ చేస్తున్నట్లు తెలిపారు. వామపక్షాలు ఏకతాటి పై రానున్నట్లు తెలిపారు. ఖమ్మం సభ కు అన్ని ఎర్ర జెండా పార్టీలను అహ్వానిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ, ప్రదర్శన ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, అనంతు పుల్లయ్య, కాశిబోయిన అయోధ్య, ఎలగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంగాపురంలో ఘనంగా ముగ్గుల పోటీలు





**నేలకొండపల్లి, మహా:** మండలం లోని మంగాపురం లో గురువారం సర్పంచ్ దిరావత్ అశోక రాణి ( ధీరావత్ రాధాకృష్ణమూర్తి) ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పోటీలో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి తేజస్విని , రెండో బహుమతి గాయత్రి , మూడో బహుమతి సుప్రియ స్వర్ణ లు పొందారు. కాగా పోటీలో పాల్గొన్న 72 మంది కి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధీరావత్ అశోకా రాణి ఉపసర్పంచ్ నాగరాజు, ధీరావత్ బాలాజీ నాయక్, భూక్య గోబ్రియా నాయక్, దినావత్ రాధాకృష్ణమూర్తి, భూక్య సీతనాయక్, భూక్య బడక, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, కండక్టర్ రమణ, చిరంజీవి, తేజావత్ నాగరాజు, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎఫ్‌కి చొప్పాల యువకుడు ఎంపిక

## అన్న ప్రోత్సాహం.. 5వ ప్రయత్నంలో విజయం.. అభినందించిన గ్రామస్థులు



**పినపాక,మహా:** భారత మాతకు సరిహద్దుల్లో ఉండి సేవ చెయ్యాలనే లక్ష్యం తో ఆ యువకుడు కఠోర సాధన చేసి విజయం సాధించాడు.ఒకటి, రెండు సార్లు కాదు... ఏకంగా 5 సార్లు ప్రయత్నం చేసి 5 వ ప్రయత్నం లో విజయం సాధించి.. తన స్వప్నం నెరవేర్చుకున్నాడు.కరకగూడెం మండలం మారుమూల గ్రామానికి చెందిన చొప్పా ల గ్రామానికి చెందిన బోడ కార్తిక్ విజయ గాథ. పినపాక, మహా:కృషి, పట్టుదల, ప్రోత్సాహం ఉంటే ఏదైనా సాధించవచ్చు అనిపెద్దలు హితబోధ చేస్తూ ఉంటారు. దానిని నిజం చేస్తూ మారుమూల ఏజెన్సీ గ్రామం నుంచి ఓ యువకుడు పట్టు వదలని విక్రమార్కుని వలే కొలువు సాధించేవరకు తన ప్రయత్నాలు విరమించలేదు. నాలుగు ప్రయత్నాలు విఫలమైన నిరాశ చెందలేదు. ఎలాగైనా తన మాతృభూమికి సేవ చెయ్యాలి అనే విక్రమార్కుని పట్టుదల ఆ యువకునికి 5వ ప్రయత్నం కొలువు సాధించిపెట్టింది. పేదరికాన్ని లెక్కచేయకుండా... ఒకవైపు చదువు కొనసాగిస్తూనే... మరోవైపు ఉద్యోగ ప్రయత్నం చేసి విజయం సాధించాడు.చొప్పా ల గ్రామానికి చెందిన బోడ కార్తిక్ విజయగాథ పై మహా కథనం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చోప్పాల గ్రామానికి చెందిన బోడ వెంకటేశ్వర్లు, సుజాత లకు బోడ కార్తీక్, బోడ భిక్షపతి ఇద్దరు సంతానం.బోడ కార్తీక్ మణుగూరులో డిగ్రీ పూర్తి చేశారు. భారత ఆర్మీలో ఎలాగైనా కొలువు సాధించాలని తన కజిన్ బోడ సాంబశివరావు సూచన, ప్రోత్సాహం తో కార్తీక్ ఆర్మీ ఉద్యోగం ప్రయత్నం ప్రారంభించాడు. మూడు దశలలో నిర్వహించే ఆర్మీ ఎంపిక ప్రక్రియలో బోడ కార్తిక్ నాలుగు సార్లు విఫలమైనప్పటికీ ఐదవ సారి విజయం సాధించారు.పట్టుదలతో శారీరక, రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఈ ఘనత సాధించాడు.సాధారణ కుటుంబం నుంచి వచ్చి, కఠిన శ్రమతో దేశ సేవకు కార్తిక్ ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. గురువారం వెలువడిన ఫలితాలలో బోడ కార్తీక్ బిఎస్ఎఫ్ జీ డీ పోస్టుకు ఎంపికయ్యారు .ఈ సందర్భంగా బోడా కార్తీక్ మహా మహా పత్రికతో మాట్లాడుతూ...తన సోదరుడు బోడ సాంబ శివ రావు,కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో దేశ సరిహద్దుల్లో ఉండి భారత్ మాతకు సేవ చేసే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని నన్ను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, గురువులకు స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.దేశ సేవకు అంకితమైన ఆ యువకుడు బోడ కార్తీక్ కి, కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి







**పినపాక,మహా:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ సురేష్ ఆద్వర్యంలో ఐలాపురం గ్రామం వద్ద ప్రజలకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్లనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణికులు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు. పాఠశాల విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ట్రాఫిక్ సంకేతాలను ప్రతి ఒక్కరూ పాటించాలని డిఎస్పి కోరారు. ప్రమాదాలు జరిగితే వెంటనే 108కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి భార్య చంద్రకళ మాట్లాడుతూ తన భర్త హెల్మెట్ ధరించక పోవడం వలన రోడ్డు ప్రమాదం లో మృతిచెందాడని, ఆయన మరణం తర్వాత తమ కుటుంబం చాలా భాధలు, ఇబ్బందులు పడుతున్నామని, తమకు జరిగినట్లు మరొకరికి జరగకూడదంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, పోట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, బూపాలపట్నం సర్పంచ్ తోలెం స్వప్న, గడ్డంపల్లి సర్పంచ్ పడిగ కృష్ణవేణి, పోలీసు సిబ్బంది,యువకులు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకులాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ గురుకులాల అడ్మిషన్లు 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకునే కార్యక్రమాన్ని కలెక్టర్ జితేష్ పాటిల్ ఐడిఓసి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు తమ పిల్లలను మైనార్టీ గురుకుల పాఠశాల ఐదవ తరగతి కళాశాల ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేర్పించాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో బాలికలకు, బాలురకు, బూర్గంపాడు బాలికలకు, భద్రాచలం బాలురకు, అశ్వారావుపేట బాలికలకు, ఇల్లందు బాలికలకు విడివిడిగా ఐదవ తరగతి ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ముస్లిం మైనారిటీ పిల్లలను తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనారిటీల విద్యావకాశాల కోసం ఏర్పాటు చేసిన గురుకులాల విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అడ్మిషన్లు ఆన్‌లైన్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి కే.సంజీవరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.ఎల్.సి ఎం.జే. అరుణ కుమారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు కే.సీతారాములు, ఎం.ఏ. రవూఫ్, జిల్లాలోని మైనారిటీ గురుకులాల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మైనారిటీ గురుకులాల నాణ్యమైన ఉచిత విద్యావకాశాలపై అవగాహన కల్పించుటకు సీతారాములు అడ్మిషన్ల ప్రచార సాధనంగా రచించిన ఆడియో, వీడియో పాటలను జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కే.సంజీవరావు కార్యాలయంలో ప్రారంభించారు. తమ పిల్లలను చేర్పించడానికి పూర్తి వివరాల కోసం సంబంధిత పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించగలరని పేర్కొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం నగరాన్ని ఎర్ర సంద్రంలా మారుద్దాం

- వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింతపదును పెడదాం
- పోరాటాల ఖిల్లా.. ఖమ్మం సభకు కదలండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** వందేళ్ల స్ఫూర్తితో ప్రజాపోరాటాలకు మరింత పదును పెడదామని, ఖమ్మం నగరంలో సిపిఐ శతాబ్ది ముగింపుబహిరంగ సభను వేదికగా చేసుకునేందుకు సంసిద్ధులు కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. ఈ నెల 18న ఖమ్మం నగరంలో జరిగే శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం కొత్తగూడెం పట్టణపరిధిలోని వన్నందాస్ గడ్డ, పాతకొత్తగూడెం, బర్మా క్యాంపు, ఫ్యూన్ బస్తి, బూడిదగడ్డ, మేదరబస్తీ, ప్రగతి నగర్, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో అయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మతోన్మాద, కార్పొరేట్ శక్తుల ఆగడాలను అడ్డుకోగల శక్తి కేవలం ఎర్రజెండాకే ఉందన్న విషయాన్ని ఈ వందేళ్ల చరిత్ర నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మంలో ప్రదర్శించబోయే వేలాది మంది క్రమశిక్షణాయుత రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, విప్లవ గీతాల సాంస్కృతిక ప్రదర్శనలు పీడిత వర్గాల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఈ సభను సక్సెస్ చేయాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర, జిల్లా ప్రచార జాతుల ద్వారా విస్తృతంగా ప్రచారం పూర్తిచేశామని కరపత్రాలు పోస్టర్లు మీడియా మాధ్యమాల ద్వారా అన్నివర్గాల ప్రజలకు ప్రతి గడపకు బహిరంగసభ సమాచారాన్ని చేరవేశామని, లక్షమంది జిల్లా నుంచి స్వచ్ఛందంగా ఖమ్మం తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. సమావేశాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, నాయకులు నూనావత్ గోవిందు, గోపి కృష్ణ, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, శాపావత్ రవి, మోతిరాం, రాములు తదితరులు పాల్గొన్నారు.




## విద్యతోనే పేదల జీవితాలలో వెలుగులు


### డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి

**చర్ల మహా:** విద్య పేదల జీవితాలలో వెలుగులను నింపుతాయని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్ధితికి చేరుకోవాలని భద్రాచలం డివిజన్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోరా పెద్దిరెడ్డి అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు ఆనంద భాస్కర్ జన్మదినం పురస్కరించుకొని పెద్దిరెడ్డి ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు ఘణంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు 75 కేజీల బియ్యం, అంబేద్కర్ నగర్ కు చెందిన మానసిక వికలాంగురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం వితరణగా అందచేసారు. వనవాసీలో జరిగిన కార్యక్రమంలో పెద్దిరెడ్డి మాట్లాడారు. ఆనంద భాస్కర్ జన్మదినం సందర్భంగా వితరణను అందచేయడం సంతోషకరమని పేర్కొన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్ధులకు వసతి కల్పించి వారి ఉన్నతికి వనవాసీ కృషిచేయడం అబినందనీయమని అన్నారు. ఇక ముందు కూడా సంస్ధకు ఎటువంటి సహాయ సహకారాలను అందచేసేందుకు సిద్దమని పేర్కొన్నారు.

## బీఎస్పీ మండల అధ్యక్షులుగా వెంకటరాజు నియామకం



**మహా దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా సోంది వెంకటరాజు నియమితులైనట్లు భద్రాచలం అసెంబ్లీ నియోజవర్గ అధ్యక్షులు పడిగాల వెంకట్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ.. బహుజనుల ఐక్యత కోసం సర్వసమానత్వం కోసం బహుజనుల రాజ్యాధికార సాధన కోసం వెంకట్ రాజు నియమకం ఎంతో దోహదపడుతుందని ఆయన రావడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని కలిగించిందని ఇదో మంచి శుభ పరిణామం అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వెంకట్ రాజు తెలుపుతూ.. తమపై నమ్మకంతో మండల అధ్యక్షుడు నియమించిన బహుజన పార్టీ పెద్దలకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో బీఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



## గుట్టల నడుమ.. సూర్యుడు అస్తమం

**మహా, దుమ్ముగూడెం:** ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం పక్కనే ఉన్న పవిత్ర గోదావరి నది తీరంలో శుక్రవారం కనుమ రోజు సూర్యుడు అస్తమించే సమయాన గోదావరి ఆల్హాదకరంగా చూపరులను ఆకట్టుకుంది.రావణాసురుడు సీతమ్మను అపహరించి తీసుకొచ్చిన రదపు గుట్టలపై నుంచి సూర్యుడు అస్తమించే సాయంత్రం సమయాన సూర్యుడు కనిపించడంతో గోదావరి ప్రకృతి అందాల గుట్టలపై నుంచి సూర్యుడు ఒక జ్యోతి రూపంలో కనిపించడంతో పర్ణశాల సందర్శించిన భక్తులు కనువిందుగా ఆకట్టుకుంది. ఈ అందమైన దృశ్యాన్ని పలువురు ఆసక్తిగా తిలకించి వారి కెమెరాలలో బంధించారు.



## మహాసభలను జయప్రదం చేయాలి

**కారేపల్లి, మహా:** ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం కారేపల్లి మండల మాణిక్యారంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అమరజీవి కామ్రేడ్ రేపాకుల లాలయ్య స్మారకంగా ముగ్గులు, తాడులాగుడు(టగ్గాపోర్), చెంచా ఆట, కుర్చీ ఆట వంటి క్రీడలను నిర్వహించారు. పోటీల ప్రారంభ సూచికంగా ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ జెండాలను ఎగరవేసినారు. ఈసందర్భంగా ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈనెల 25 నుండి 28 తేదిలలో ఐద్వా 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. మహిళల హక్కుల, సమస్యలపై ఐద్వా నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు తమ శక్తిని ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నాయకులు కరపటి సీతారాములు, వడ్డారి వీరబాబు, పోతర్ల నాగేశ్వరరావు, మేకల స్వరూపరాణి, టాకూరి లక్ష్మి, లావణ్య, మౌనిక, వార్డు మెంబర్లు అజ్మీర జ్యోతి, భూక్యా విజయ గ్రామ పెద్దలు మేకల వీరన్న, ఈధర చలపతిరావు, రేపాకుల వీరభద్రం, భూసరాజు రామకఅష్ణ ,శ్రీను, జ్యోతిబాస్, అశోక్, రమేష్, రవి, లింగయ్య, ప్రదీప్, వెంకటేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..

## నూతన సర్పంచ్‌లకు పూర్వవిద్యార్థుల సన్మానం




**కారేపల్లి, మహా :** విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాసటగా నిలవాలని పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, పాటిమీదగుంపు, నానునగర్‌తండా సర్పంచ్ లు కోరం కోటమ్మ, మాలోత్ లలిత, గుగులోత్ సుజాత, మాలోత్ విజయకుమారి లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరితో పాటు పూర్వ విద్యార్థులలో ఎస్సైగా పని చేస్తున్న సీఐగా పదోన్నతి పొందిన పోతుల శ్రీధర్‌ను సత్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంతోపాటు, అవసరమైన అన్ని మౌళిక వసతుల కల్పనకు శాయశక్తులా కఅషి చేస్తామన్నారు. గ్రామాల్లో కుటుంబ నిర్వహణకు పిల్లలను పనికి తీసుకెళ్తున్నారని, దాని వలన పిల్లల భవిష్యత్తును నాశనం అవుతుందని, చట్ట ప్రకారం నేరమవుతున్నారు. పిల్లల చదవు, ప్రవర్తనపై తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. అందరి సహకారంతో గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధికి పాటుపడతామని సర్పంచ్‌లు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూక్యా హామ్సీ, పోతుల శ్రీధర్,వేల్పుల ధన రాజు, గుర్రం హరినాథ్, సిలివేరు రమేష్, గుజ్జర్లపూడి మాధవరావు, జ్యోతుల సోమయ్య, తాటికొండ రాణి, పాటి కిష్టయ్య, మంద అమఅతరావు, దుద్దుకూరి సుమంత్, కల్లోజి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ భారీ బహిరంగ సభను విజయవంతం కోరుతూ ప్రచారం




**కారేపల్లి, మహా:** ఖమ్మంలో జరగనున్న సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాల భారీ బహిరంగ సభను విజయంతో చేసేందుకు మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో మండల నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శివరాం కృష్ణ మాట్లాడారు. మండల పరిధిలోనే పలు ప్రాంతాల నుండి అనేక వాహనాల ద్వారా కార్యకర్తలను ఈ భారీ బహిరంగ సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతోపాటు కార్యకర్తలను సభకు తరలి రావాలని కోరినట్లు ఆయన తెలిపారు. చిరస్థాయిగా నిలిచే విధంగా ఈ సభ ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ పార్టీ జాతీయ అంతర్జాతీయ నాయకులతో పాటు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ సభలకు వస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శివరామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు,వడ్డే వెంకటయ్య, పుచ్చకాయల వెంకటకృష్ణ, బొమ్మల కృష్ణమూర్తి, మేదరమట్ల ప్రేమ్చంద్, సిపిఎం నాయకులు ఎస్.కె సైదులు, హలవత్ చిన్నా, బొచ్చు లింగయ్య

# ఘనంగా సంక్రాంతి సంబురాలు

### పోటీలను ప్రారంభించిన ఆలయ చైర్మన్ కళ్యాణ్ నాయక్



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం సామ్యాతండాలో సంక్రాంతి సంబురాలను సందడిగా నిర్వహించారు. గ్రామంలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, తాడులాగుడు నిర్వహించారు. పోటీలను ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్ ప్రారంభించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను భాగ్యనగర్‌తండా సర్పంచ్ భానోత్ హీరాలాల్, వార్డు సభ్యులు లకావత్ సుమ అప్పారావు, పద్మ వెంకన్న లు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, జర్నలిస్టులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరి శ్రీనివాసరావు, బానోత్ బాలు నాయక్, కమిటీ గౌరవాధ్యక్షులు భూక్య సక్రియ, గ్రామ పెద్దలు బానోత్ రాందాస్, గుగులోత్ రమేష్, నూనావత్ నాగేష్, బానోతు సుమ తదితరులు పాల్గొన్నారు.






# స్వీయ క్రమశిక్షణ ఉంటే ప్రమాదాలు అరికట్టవచ్చు

**బూర్గంపహాడ్ మహా:** స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, ప్రతిఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్ ఐ మేడ ప్రసాద్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామలో ఎస్ పి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్టు ప్రాధాన్యత, గోల్డెన్ అవర్, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో స్వీయక్రమశిక్షణ కలిగి ఉంటే ప్రమాదాలను చాలావరకు నియంత్రించవచ్చని, వీధుల్లో వాహనాలు నడిపే సమయంలో పోలీసులు ఉన్నా లేకపోయినా నియమ, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవ్రింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్లోడ్, ఓవర◌ వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరిస్తూ తమతో పాటు కుటుంబాన్ని గుర్తుంచుకుని వాహన డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు ఎస్ ఐ దేవ్ సింగ్, కానిస్టేబుల్స్ మంగీలాల్, వీరు, అంజనాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బానవత్ నరసింహ నాయక్, వై ఎఫ్ సి హెచ్ వ్యవస్థాపకులు తేజవత్ జానకిరామ్ నాయక్, యువత గ్రామస్థులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# రూ. 362 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

## చారిత్రక ఘట్టం.. మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ భేటీ

## 18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం/భద్రాద్రి బ్యూరో, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 18న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం రూ. 362 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు.

### పాలేరు గడ్డపై అభివృద్ధి పండుగ

మద్దులపల్లిలో జేఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపన నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం చేయడంతో పాటు మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభిస్తారు. అదేవిధంగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను ప్రారంభిస్తారు. అలాగే కూసుమంచిలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొంటారని వివరించారు. ఇదే వేదికగా రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సన్నద్ధతపై ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తలతో సీఎం దిశానిర్దేశం చేయనున్నారని పొంగులేటి తెలిపారు.



### తొలిసారిగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ

రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ఈ నెల 18న మేడారంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం (క్యాబినెట్ మీటింగ్) నిర్వహించనున్నట్లు పొంగులేటి ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వెలుపల క్యాబినెట్ భేటీ జరగడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలా ఎన్నికల వేళ బొమ్మలు చూపడం మా అలవాటు కాదన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేసే ప్రభుత్వమిదని స్పష్టం చేశారు.

### కుంభమేళాకు మించి మేడారం ఏర్పాట్లు

సమ్మక్క-సారలమ్మ జాతరను కుంభమేళా కంటే అద్భుతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. మేడారంలో కాకతీయుల నాటి వైభవం ఉట్టిపడేలా నిర్మించిన రాతి కట్టడాలను 19వ తేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. అలాగే గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.






# వనం వీడి జనంలోకి వనదేవతలు

## నర్సాపురం సమ్మక్క సారక్క జాతర తేదీలు ఖరారు... సాంప్రదాయ పూజల నడుమ గద్దెపై కొలువుదీరనున్న సమ్మక్క

**జూలూరుపాడు, మహా:** రెండేళ్లకొక్కసారి వనం వీడి జనంలోకి వచ్చే వనదేవతల జన జాతర తేదీలు ఖరారు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలోని పడమట నర్సాపురం చిలకలగుట్ట వద్ద కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల వనజాతర తేదీలను పూజారులు, జాతర నిర్వహణ కమిటీ సభ్యులు శుక్రవారం ప్రకటించారు. ఈ నెల 21, 22, 23 తేదీలలో జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర మొదటిరోజు 21వ తారీకు బుధవారం ఉదయం 9 గంటలకు పుట్ట బంగారం తీసుకురావడం, జరుగుతుందని, అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు సారలమ్మ తల్లిని గద్దె పైకి తీసుకువస్తామన్నారు. 22వ తారీఖున గురువారం ఉదయం 10 గంటలకు వనం తెచ్చుట, అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు సాంప్రదాయ పూజా కార్యక్రమాల అనంతరం డోలి దరువులతో పూజారులు గణాసారుల నడుమ అంగరంగ వైభవంగా సమ్మక్క తల్లిని గద్దె పైకి తీసుకువస్తామని తెలిపారు. 23వ తారీకు శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకోవచ్చని అన్నారు. 24వ తారీఖు శనివారం అమ్మవార్లని తిరుగి వన ప్రవేశ కార్యక్రమంతో జాతర ముగిస్తుందని తెలిపారు. గత 24 ఏండ్లుగా నిర్వహిస్తున్న ఈ జాతరకు పరిసర ప్రాంత భక్తులతో పాటు, సుదూర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కావలసిన అన్ని ఏర్పాట్లను జాతర నిర్వహణ కమిటీ ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ జాతరలో పరిసర ప్రాంత భక్తులతో పాటు, సుదూర ప్రాంత భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొంది జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు.





07
FOLLOW: @ANNTELUGU
15-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కోడి పందెం!

- మూడు రోజులు కోళ్ల పోటీల పండగ
- జిల్లా సరిహద్దులో సందడి వాతావరణం
- కొనసాగిన సంక్రాంతి సాంప్రదాయాలు
- రుచికరమైన మాంసాహార విందులు







**భద్రాద్రి బ్యూరో, మహా:** సంక్రాంతి సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ ముచ్చటగా మూడు రోజులపాటు కుల మతాలకతీతంగా ప్రజలందరూ పండగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయాల కొనసాగింపు, పల్లెల ఉల్లాసం పరిపూర్ణం సంక్రాంతి పండుగ వేళ, ఆంధ్ర ప్రాంతంలోని ప్రసిద్ధ కోడిపందాలకు తెలంగాణ పల్లెల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వెళ్లి ప్రత్యక్షంగా వీక్షించారు. శుక్రవారం సైతం కోడి పందాలు జరిగాయి. దాదాపు మూడు నుండి నాలుగు రోజులపాటు పల్లెల ఉల్లాసం, కోడిపందాల హల్‌చల్ సరిహద్దుల వరకు వ్యాపి, పండుగ వాతావరణాన్ని పరిపూర్ణంగా సృష్టించింది. ప్రధానంగా అశ్వారావుపేట మండలానికి ఆనుకుని ఉన్న రాచన్నగూడెం, కామయ్యపాలెం, పూచికపాడు, జంగారెడ్డిగూడెం, శ్రీనివాసపురం, జీలుగుమిల్లి అనేక గ్రామాల్లో కోడిపందాలు "నువ్వా-నేనా" ఆటగా ఘనంగా సాగాయి. కొందరికి విజయవంతంగా ముగిసి ఆనందం కలిగించగా, కొందరికి ఆ సంతోషం దక్కకపోవడం కొంచెం చేదును మిగిల్చింది.కోడిపందాలతో పాటు, పండుగ వేళ స్థానికులు సాంప్రదాయ పిండి వంటలు, రుచికరమైన మాంసాహార భోజనాలు, పల్లె నృత్యాలు, డాన్సులు, విందులు ఏర్పాటు చేశారు. ఈ విధంగా కోడిపందాలు పల్లెల సంప్రదాయాలను, సామాజిక కలయికను, ఉల్లాసాన్ని ప్రతిఫలింపజేస్తూ, తెలంగాణ పల్లెల ప్రజలకు మరపురాని సంక్రాంతి అనుభూతిని అందించాయి.స్థానికులు చెబుతున్నారనగా, కోడిపందాలు కేవలం ఆటలే కాకుండా పల్లెల ప్రజల మధ్య సామాజిక బంధాలను పెంపొందించే, పండుగ సాంప్రదాయాలను గుర్తుచేసే ప్రత్యేక సందర్భమని తెలిపారు. పల్లెల నుండి పెద్ద ఎత్తున ప్రజలు ఈ వేడుకలను ఆస్వాదిస్తూ, సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అలాంటి పల్లెల ఉల్లాసం, కోడిపందాల హంగామా, విందులు, డాన్సులు అన్ని కలసి సంక్రాంతి పండుగను మరింత రమణీయంగా జ్ఞాపకార్థంగా మార్చాయి.



# ఊరూరా సంక్రాంత్రి సంబురాలు

**నేలకొండపల్లి, మహా:** మండలంలోని ఆయా గ్రామాలలో సంక్రాంత్రి సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంత్రి ను పురస్కరించుకుని పలు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మంగాపురతండా లో గిరిజనలు నృత్యాలతో ఆటా, పాటలతో సందడి చేశారు. సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి, చెరువుమాధారం మత్స్యపారి శ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, గోబ్రియా నాయక్ తదితరులు పాల్గొన్నారు. రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కనుమ సందర్భంగా రైతులు పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.